

విశేఖరి అవాలని చిరవాంఛ. కాని యీ మద్‌ఫోర్డ్ స్థానిక విశేఖరిత్వానికి పదముగ్గురు పోటీచెయ్యడంవల్ల ఆ కోరికని బురదకోట మద్దివీధి బురదలో కలిపేయక తప్పలేదు.

అన్నట్టు- 'బురదకోట' అన్నాను కదూ! విన్నామొన్నటిదీ కాదు, రాజ మహేంద్రీపురవరాన్నేలిన వీరభద్రారెడ్డి నాటికే ఉన్నట్టు శాశిఖండం చతుర్ధాళ్వా సొంతం అథారిటీ! ఈ గ్రామోత్తమ ఖండంలో నాలుగు వణుకురాళ్ళన్న చోటల్లా ఎప్పుడో ఎవరో బురదతో రాళ్ళు పేర్చి కట్టిన బ్రహ్మాండమైన కోట శిథిలాలంటూ ఆనవాలుగా చూపుతుంటారు.

ప్రస్తుతం పంచాయితీ ధర్మమా అని వీధివీధినీ పుష్కలంగా ఉన్న బురదతో, ముఖ్యంగా యీ మద్దివీధి బురదలో పిల్లకాయలు క్లేమాడలింగు కళ తర్ఫీదవుతూంటారు ఇంటింటా వెలసిన ఊదొత్తు కంపెనీల పుణ్యాన బొగ్గు గుండతో కలిసిన బురదబండి కాటుక లాగ నిగనిగలాడుతూ పిల్లల వాలకాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతూంటుంది.

మా గరిడీమేన్- వర్షకి బామ్మరిది అవుతాళ్లేండి- చిన్నమాటుంది రమ్మని ఏటి అవతలి గట్టుమీదికి తీసుకెళ్లాడు. పచ్చటి చెరుకుతోటలు, నీలపు కొండ చాటుకు దిగుతున్న రవిబింబం, ఎండి పోతున్న నీటిపాయ, సంధ్యాసమయం అంతా బాగానే ఉంది.

సాము, గరిడీ, కుస్తీ మొదలైనవి చేస్తూంటాడేమో మావాడు గరిడీమేన్‌గా పేరుపడ్డాడు. ఫ్రెండ్సూ గ్రిండ్సూ అంతా కలిసి మావాడికి 'బురదకోట గ్రామసింహం' అనే బిరుద ప్రదానోత్సవం బ్రహ్మాండంగా జరుపుతామని తయారయ్యార్ట. కొండవీటిసింహం

అనకాపల్లిలో బాగా ఆడుతూన్నది, కొండపీటిసింహం లాగ బురదకోట గ్రామానికి సింహాన్నన్న మాట!—

అహ్! మావాడు అలాగనుకుని చంకలు గుద్దుకుంటూ ఇంటికెళ్ళి చెప్పాడు. అంతా ఆలకించి మావాడి సతీమణి "ఇందులో ఏదో తిరకాసుంది మావాం! నీన్నా పేరు కొండవీటిగ్రామ సింహం అని లేదుగా మరి...." అందిట.

"గ్రామసింహం అంటే బేపి-కుక్క-కదూ!" అనడిగాడు మా గరిడీమేన్. ఔనన్నట్టు తలాడించి ఊరుకున్నాను.

"అద్గదీ, అదీ సంగతి! దొంగ నా కొడుకులు, ఫ్రెండూ్వగ్రిండూ్వను, నాలుగు తగల్నిస్తా.... బుర్రంటే అదీ బుర్ర! యీ బురదకోట ఆడోళ్ళ బుర్రల్లో బురదేగాని నెవడు లేదంటూండే వోణ్ణిగాని, నీ సెల్లెలు తెలివైందే అంటావా లేదా...." అని అంటున్నాడు. నా కాలికి ఏదో కుట్టింది! కుట్టిందో కరిచిందో పొడిచిందో, చలిచీమో, కొండ తేలో, పామో, పురుగో యేదో.... నా కంతే తెలుసు....

ఆ తర్వాత నా కంతా తెలుసు- ఏ బాధాలేదు, చలిచీమే అయ్యుంటుంది అంతే అంతే. చీకటిలో ఎవరో దగ్గిరికి వస్తున్నారు- ఎవరో ఏమిటి, మా గరిడీ మేనే అనుకుంటూంటే "స్వాగతం, సుస్వాగతం! రండి సార్ రండి, మా లోకం, మా రాజ్యాంగం, మా సంస్కృతి, మా కళలు, మా పాట-టిక్సు అన్నీ మీరు మీ దిన వార సంయుక్త పత్రికా రాజం నిండా తెగ పొగుడుతూ ఫోటోల్తో- మా సూపర్ సైకోకలర్ ఫోటోలతో సహా ఎక్కించేయాలి!

"మా జంబూలోకం జంబుకేశ్వర ఉద్విలాసంగా ఏర్పడిందనీ జంబో నేరేడుచెట్లు విస్తారంగా ఉన్నందువల్ల ననీ, అట్టే అవేమీ కాదు- జంబుకాలు- అంటే నక్కలు- బొరియలుచేస్తే ఏర్పడి నందువల్లనే జంబూలోకం అనే పేరొచ్చిందనీ నలుగురూ నాలుగు విధాల అంటూంటారు, మొత్తానికి అసల్ సిసల్ పాతాళబిలలోకం మాది!

మాది స్పీడ్లోకం మా భాష స్పీడ్భాష! నీళ్ళు నములుతూ మాటాడ్డం మాకు తలనొప్పి. భాషామాధుర్యం, లెప్పపలుకు ల్లాంటి పిచ్చి మాకు లేదు. భావోద్వేగం ప్రధానం. అసలే ఇది స్పీడ్యుగం- భాషామాధుర్యం కవితా కోమలం మొదలైన నాబ్బొడు వ్యవహారంతో మాకు పనిలేదు, ఒకరి అభిప్రాయా లొకరికి తెల్పడానికే భాష, అంతేకాని చెవ్లో తప్పులమేళంలాగ వాక్యం రెండుసార్లు పలికితే చాలు కవిత్వం అయిపోతూం దనే కవిసమ్మేళనాలూ అవీ మా లోకంలో లేవు...." అంటూన్నాడు.

"ఆగు, ఇంత స్పీడ్గా మాట్లాడేస్తు న్నావు గాని, నీ స్పీడు అందుకోలేను, ఇంతకూ నువ్వెవరు? ఆ దినవార

యుశిక్షనంపత్తి కి స్త్రావిక బురదకోట విశేషంగా నెగ్గిన అబ్బాయివి కదూ?!" అన్నాను.

"పొరబడుతున్నారు సార్! నేను జంబూలోక ఏకైక రిసెప్షనిష్టుని." అన్నాడు.

"నేనిప్పుడెక్కడున్నాను?" అన్నాను.

"విధాన్ బారియ, నానాప్రదేశ్-జంబూలోక్- ఇదీ మీ ప్రజెంట్ అడ్రస్."

"ఇక్కడికెలాగవచ్చాను?" నా ప్రశ్న.

"మా గేట్ వే ఆఫ్ జంబూలోక్ దగ్గర తెలివితప్పి పడున్నారు! మా గూఢచారి నంబర్ నాట్ వన్ నాట్ మీరెవరో దారితప్పిన టూరిస్టు అనుకొని యీ నానాప్రదేశ్ కి చేర్చాడు, రండి! మా జంబూలోక్ అంతా నాతో కలిసి చూద్దురుగాని. మనకోసం పన్నెండు జతల కందచీమల శక్తిశకటం సిద్ధంగా ఉంది!" అన్నాడు జంబూకేయుడు.

"ఏమిటీ! కందచీమలా?!!" ఆశ్చర్యపోయాను.

"కాదు సార్! మామూలు కందచీమలు కావు, పెద్ద పెద్ద డీసెల్ ఇంజన్లు వాటి ముందు దిగదుడుపు. ఎద్దులు కొరతవల్ల వీటిని ఉపయోగిస్తున్నాం." అన్నాడు జంబూ

"బాబ్బాబు, నేనిప్పుడు మీతో మీ లోకయాత్ర చెయ్యటానికి తీరదు. బోలెడు పనులున్నాయి గాని ఇందాకేవో ఫోటోలున్నాయి అవి చూస్తే చాలు, కాస్త వాటికేసి పడెయ్యి!" అన్నాను.

"ఓ యస్! ఆరంటే ఆరు, కలర్ ఫోటోలు ప్రింట్సు యిస్తున్నాను, ఇవి ఆరుగురు ప్రముఖ జంబూలోక మహా వ్యక్తులవి. అరుగురూ ఆరు కోణాల నక్షత్రంలాగ, షట్కోణ చక్రంలాగ మా లోకచక్రాన్ని గిర్రా తిప్పేస్తున్నారు" అంటూ ఆల్బమ్ నుంచి ఆరు ఫోటోలు తీసియిచ్చాడు జంబూ స్వాగతకారుడు.

అవి ఫోటోగ్రాఫుల్లా లేవు, వ్యంగ్య చిత్రాల్లాగో, కార్టూన్లలాగో, కార్టూనుల్లాగో ఉన్నాయి. పేర్లు మరీ విడ్డూరంగా ఉన్నాయి. రాష్ట్రపతి ప్రప్రధానివివి, ముఖ్యమంతిరి, ఆఫీసరు, సర్పంచిచీ, రాజకీయనాయాకుడు....!!! ఏంటీ అపభ్రంశ పేర్లు? అన్నట్లు చూశాను.

"ఆ పేర్లంతే సార్, మేం అలాగే ఉచ్చారణ చేస్తాం, అర్థం అయితే చాలు, ఇది అపశబ్దం, అది తప్పు సమాసం మొదలైన పట్టింపులు మాకు నో! అవి మా ఎలక్ట్రానిక్ బ్రెయిన్ సైకో కేమరా తీసినవి. మీకు తెలీని విశేషమేమిటంటే, ఆ కామెరా క్లిక్ నొక్కితే ఆటోమాటిక్‌గా శాస్త్రీయ మౌలిక, తాత్విక రూపాల్ని ఇక్కడ గుర్తించి ఫోటో దించుతాది. ఇప్పటికి మా జంబూలోక్ కేంద్ర ఎన్నికలు, ప్రదేశ్‌ల రాష్ట్రాల ఎన్నికలు వేలసార్లు జరిగాయి. జరుగుతున్నాయి. జరుగుతాయి. శాస్త్రీలు మాటతప్పకుండా ఒక్కలాగే ఫోటో దిగుతున్నారు. మా సైకో

కెమెరా తప్పు చూడదు అంటే వాళ్ళ వాళ్ళ మా ముఖాలు రూపాల్తోగాని, పేర్లతోగాని మైకోకి పడలేదు. అంచేత వాళ్ల పేర్ల ప్రసక్తి లేదు. ప్రత్యేకించి ఫోటో తీయించాల్సిన పనికూడా తగ్గిపోయింది." అన్నాడు జంబూ.

"అరి! వీట్నిబట్టి చూడగా అంతా అమానుషంగా కనిపిస్తున్నారే! ఇలాంటి వాళ్లా మీ జంబూలోక ప్రముఖులు?!!" అన్నాను.

"ఏం చేస్తాం సార్! మీలాగే మాలో కాస్త ఆలోచించేవాళ్లు ఆ అరుగుర్ని అరిషడ్వర్గం అని పేరెట్టారు. మా లోకానికి దాపురించిన ఆరుగురు శత్రువులన్నమాట, అలాంటి వాళ్లకే ఓట్లు వేస్తున్నారు, ఎన్నుకుంటున్నారు మా జంబూప్రజ. ఏం చేస్తాం సార్?!"

"మీ రాజ్యాంగం మార్చుకో కూడదూ?"

"అదీ లాభంలేకపోయింది. ఓట్లు లాగిపారేద్దామంటే ప్రజాస్వామ్యమో అని ఏడుస్తారు, ఎన్నికలెడితే ఇలాంటి ప్రముఖుల్ని ఎన్నుకుంటున్నారు జంబూ ప్రజానీకం. మా జంబూప్రజ మారాలి, చైతన్యం, వివేకం ఓటర్లకి రావాలి. అంతవరకూ జంబూలోక చరిత్ర ఇంతే సార్." అంటున్నాడు జంబూ. నాకేదో మైకం దిగిపోతున్నట్లుంది.

"అసలే ఇది స్పేస్యుగం నాకవతల బోల్డంత పని. మా లోకసభసమావేశం ఇటు నానాప్రదేశ్ నానా వర్గ సమ్మేళనం, చోర్నాడ్‌తులాభారం, పీర్నాటక ప్రదర్శన, ఇంకా ఇంకా ఒకటా రెండా వల్లమాలినవి!.. వస్తా సార్— టా టా టా— అన్నట్టు కలర్ ఫోటోలు, సూపర్ మైకో కలర్ ఫోటోలు జేబులో పెట్టారు కదూ, భద్రం సార్!" జంబూ మాటలు దూరంగా అస్పష్టంగా వినిపిస్తున్నాయి.

కళ్లు తెరిచాను, పాముల కన్నారావు పక్కనే ఉన్నాడు. గరిడీ మేన్ హమ్మయ్య! అంటున్నాడు.

"మరేం కాదు, చలిచీమల్లో కొన్ని రకాలు, కొన్నిరకాల కీటకాలు కుట్టితే మైకం కమ్మి నిద్రవచ్చేస్తుంది. అలాంటిదేదో జరిగింది, అంతే. మరేం ఫర్లేదు. అయినా మంత్రం వేశా, పసరు పూశా," అన్నాడు కన్నారావు. నేను తెలివితప్పి పడిపోవడంచూసి గరిడీ మేన్ ఏం చెయ్యాలో తోచక కెంబేలు పడుతూంటే సమయానికి కన్నారావు పనిమీద వెళ్లి ఆ దార్నే వస్తున్నాట్ట.

బాగా చీకటిపడింది. లేచాను. నిద్ర మైకం పూర్తిగా వదిలింది. ముగ్గురం బయల్దేరాం. బంగార్లా ఇంటికి నడిచాను— 'పావనం' చేరుకున్నా.

వంటింట్లో నూకాయ్, మంగాయ్ ఘర్షణపడుతున్నార్లా ఉంది. వసంత్, పావన్ ఇద్దరూ కీచులాడుతూ అల్లరి చేస్తున్నారు. అవేవీ సరిగ్గా వినిపించలేదు గాని 'కలర్ ఫోటోలు— మైకో కలర్ ఫోటోలు భద్రం సార్!' జంబూ హెచ్చరిక చెవుల్లో గింగురుమంటూ న్నట్లే ఉంది.